# పారిశ్రామిక అభివృద్ధి సంస్థలు

# (Industrial Development Institutions)

## ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక విత్త సంస్థలు

→ ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 3 సంస్థలను ఏర్పాటు చేశారు. అవి

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట ఆర్థిక సంస్థ ( APSFC )
2. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ ( APIDC )
3. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అవస్థాపన సంస్థ ( APIIC )

## 1. ఆంధ్రప్రదేశ్ రాష్ట ఆర్థిక సంస్థ ( APSFC ) : ( 1956 నవంబర్ 1)

→ APSFC – Andhra Pradesh State Finance Corporation

→ రాష్ట్ర ఆర్థిక సంస్థ – 1951 ప్రకారం ఆంధ్రరాష్ట్ర ఆర్థిక సంస్థ, హైదారాబాద్ రాష్ట్ర ఆర్థిక సంస్థలను కలిపి 1956 నవంబర్ 1 న హైదారాబాద్ ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేశారు.

→ ఇది సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి ప్రత్యేక సంస్థ.

→ బ్యాంకింగ్ సంస్థల నుండి గాని, ప్రజల నుండి గాని రుణాలను సేకరించలేని పారిశ్రామిక సంస్థలకు దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక రుణాలు మంజూరు చేస్తుంది.

→ దీనిలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 60 %,IDBI వాటా 39%, ప్రైవేట్ వ్యక్తుల వాటా 1%.

## 2. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ ( APIDC ) : (1960 డిసెంబర్ 16)

→ APIDC – Andhra Pradesh Industrial Development Corporation

→ కంపెనీల చట్టం – 1956 ప్రకారం, 1960 డిసెంబర్ 16 నా ఏర్పాటు చేశారు.

→ ఆంధ్రప్రదేశ్ లో భారీ తరహా, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సంస్థ, దీని సహాయంతో మొదటిసారిగా ప్రైవేట్ రంగంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ( రెడ్డి లేబొరేటరి, నాగార్జున ఫెర్టిలైజర్స్ ఏర్పాటు చేశారు) .

→ ఈ సంస్థలో కేంద్ర ప్రభుత్వం 1% వాటా కలిగి ఉంది.

→ APIDC సహాయంతో స్థాపించిన పరిశ్రమలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమెరికా, జపాన్, పశ్చిమ జర్మనీ, ఇంగ్లాండ్, స్వీడన్, ఫ్రాన్స్ మొదలైన దేశాల నుండి అందిస్తున్నారు.

3. **ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అవస్థాపనా సంస్థ ( APIIC ) : ( 1973 సెప్టెంబర్ 26)**

→ APIIC–Andhra Pradesh Industrial Infrastructural Corporation

→ ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక అభివృద్ధికి కావలసిన ప్రాధమిక వసతులు ( నీరు, విద్యుత్,కమ్యూనికేషన్స్...) కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేశారు.

→ ఈ సంస్థ సహాయంతో విశాఖపట్నంలో 2200 ఎకరాల విస్తీర్ణంలో నెహ్రూ ఫార్మాసిటిని నిర్మిస్తున్నారు.

**ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక పారిశ్రామిక సహాయ సంస్థలు**

1. **ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ (APSIDC) : (1961 మార్చి 1)**

→ APSIDC–AndhraPradesh Small Industries Development Corporation.

→ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేదా ప్రవేట్ వ్యక్తులు నిర్వహించే వివిధ రకాల చిన్నతరహా పరిశ్రమలకు సహాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

→ ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ అంతటా ముడి పదార్థాలను సరఫరా చేస్తుంది. చ్న్న పరిశ్రమలు ఉత్పత్తి చేసిన సరుకులను మార్కెట్ చేయడానికి సహాయం చేస్తుంది.

2. **ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పరిశ్రమల సంస్థ ( APAIC ) : (1969)**

→ APAIC – Andhra Pradesh Agro Industries Corporation

→ వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలను అభ్వృద్ధి చేయడానికి ఏర్పాటు చేశారు.

→ ఈ సంస్థలో రాష్ట్ర ప్రభుత్వానికి 51%, కేంద్ర ప్రభుత్వానికి 49 % వాటా ఉంది.

3. **ఆంధ్రప్రదేశ్ తోళ్ళ పరిశ్రమ అభివృద్ధి సంస్థ ( LIDCAP ) : (1972 అక్టోబర్ )**

→ LIDCAP – Leather Industries Corporation of Andhra Pradesh

→ ఆంధ్రప్రదేశ్ లో తోళ్ళ పరిశ్రమను పటిష్ట పరిచే దిశలో 4 కోట్ల అధీకృత మూలధనంతో ఏర్పాటు చేశారు.

4. **ఆంధ్రప్రదేశ్ సాంకేతిక పారిశ్రామిక సలహా సంస్థ ( APTIAI) : (1976)**

→ APTIAI – Andhra Pradesh Technological Industrial Advisory Institute

→ ఆంధ్రప్రదేశ్ లోని పారిశ్రామికవేత్తలకు సలహాలు ఇవ్వడానికి ఏర్పాటు చేశారు. కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్ మేనేజ్ మెంట్ సదుపాయాల గురించి ఈ సంస్థ సలహాలు ఇస్తుంది.

**5. ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ ( APMDC ) : ( 1961 ఫిబ్రవరి 24 )**

→ APMDC – Andhra Pradesh Mineral Development Corporation

→ ఆంధ్రప్రదేశ్ లో ఖనిజ సంపదను వెలికి తీసి, వినియోగించడం ద్వారా ఖనిజాధార పరిశ్రమలను వృద్ధి చేయడానికి ఏర్పాటు చేశారు.

**6. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ ( APSTC) : (1970 జూన్ 5)**

→ APSTC – Andhra Pradesh State Trading Corporation

→ ఆంధ్రప్రదేశ్ లో ఎగుమతులు, దిగుమతులను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేశారు.

→ రైతుల ప్రయోజనం కోసం వారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది. రాష్ట్రం నుండి బియ్యాన్ని ఎగుమతి చేయడానికి కూడా ఈ సంస్థ అనుమతి పొందింది.

**7. ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య (APCIF)**

→ APCIF – Andhra Pradesh Commerce and Industrial Corridors Federation.

→ పారిశ్రామిక వేత్తల వ్యవస్థాపాక ప్రయోజనాలను పరిరక్షించడానికిఈ మండలులను స్థాపించారు.

→ ఈ మండలులు పన్నుల విధింపు, దిగుమతులు, ఎగుమతులు వంటి వాటి గురించి పారిశ్రామికవేత్తలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తుంది.

**8. పారిశ్రామిక అవస్థాపనా అభివృద్ధి నిధి ( IIDF ) : (2000)**

**<u>కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఇతర సంస్థలు</u>**

1. 1960 లో పరిశ్రమల శాఖను ప్రారంభించారు. దీనిని చిన్న తరహా,కుటీర పరిశ్రమల అభివృద్ధికి నెలకొల్పారు.

**2. జిల్లా పారిశ్రామిక కేంద్రాలు (DIC) : (1978)**

→ DIC – District Industrial centres

→ భారతదేశంలో పారిశ్రామిక తీర్మానం – 1977 ద్వారా వీటిని ప్రారంభించాలని నిర్ణయించి, 1978 లో ప్రారంభించారు.

→ జిల్లాలోని చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు అవసరమయ్యే సేవలు అందించడం వీటి ప్రధాన ఉద్దేశ్యం.

→ ఆంధ్రప్రదేశ్ లోని అన్నీ జిల్లాలలో ఈ కేంద్రాలు ఉన్నాయి.

→ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్వయం ఉపాధి పథకాలను జిల్లా స్థాయిలో అమలు చేస్తాయి.

→ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఇవి నోడల్ ఏజన్సీగా వ్యవహరిస్తాయి.

**3. ఏకగవక్ష పద్ధతి (SWS) : (2002)**

→ SWS – Single Window Scheme

→ పరిశ్రమల స్థాపనకు కావలసిన అన్నీ రకాల అనుమతులను ఒకే కేంద్రం ద్వారానే జారీ చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

→ 2015 ఏప్రిల్ 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం Single Desk Policy ప్రారంభించింది.

→ దీని ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను 21 రోజులలో అందజేస్తారు.

**4.పారిశ్రామిక వృద్ధి కేంద్రాలు (IGC) : (2009 ఏప్రిల్ 1)**

→ IGC–industrial Growth Centre

→ కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి వివిధ జిల్లాలలో ఈ వృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసింది.

→ ఈ వృద్ధి కేంద్రాల ద్వారా విద్యుత్, నీరు, టెలీ కమ్యూనికేషన్ వంటి అవస్థాపనా సౌకర్యాలు కల్పిస్తారు.

→ ఒక్కొక్క కేంద్రానికి 30 కోట్లు వ్యయం కాగా, కేంద్రం మరియు రాష్ట్రాలు 2:1 నిష్పత్తిలో భరిస్తాయి.

→ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో గల పారిశ్రామిక వృద్ధి కేంద్రాలు

**5.సమగ్ర అవస్థాపనాభివృద్ధి కేంద్రం ( IIDC) : (2006)**

→ IIDC –Inegrated Industrial Development Centre

→ గ్రామ ప్రాంతాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను ఉన్న చిన్నతరహా పరిశ్రమలకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో దీనిని ప్రారంభించారు.

→ దీనికి కేంద్రం గ్రాంట్లు రూపంలో కొంత మంజూరు చేయగా, మిగిలినది SIDBI రుణాల రూపంలో అందిస్తుంది.

→ ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం 3 IIDC కేంద్రాలు ఉన్నాయి. అవి

1. IIDC– నంధ్యాల ( కర్నూలు జిల్లా)
2. IIDC– తడ ( నెల్లూరు జిల్లా )
3. IIDC– నగరి ( చిత్తూరు జిల్లా )

→ఆంధ్రప్రదేశ్ లోని మహిళా పారిశ్రామిక వేత్తలకు సూరంపల్లి ( కృష్ణా జిల్లా ) వద్ద IIDC ని ఏర్పాటు చేశారు.

**6. సాముహిక ప్రాంతాభివృద్ధి సంస్థ (CADP) : (1975)**

→ CADP – Cluster Area Development Programme

→ ఏదైనా ఒక పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా ఎన్నుకొన్న ప్రాంతాన్ని 'క్లస్టర్ ఏరియా' అంటారు.

→ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయబడిన కొన్ని క్లస్టర్లు :

1. ఆటో విడిపరికరాల క్లస్టర్ – విజయవాడ
2. మెరైన్ ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ – భీమవరం ( ప.గో )

**7. ప్రత్యేక ఆర్ధిక మండళ్ళు ( SE) : (2006 ఫిబ్రవరి 10 )**

→ SE–SpecialEconomicjones

→ 2000 ఏప్రిల్ లో భారతదేశంలో సెజ్ లను ఏర్పాటు చేయాలని విధాన ప్రకటన చేసింది.

→ 2005 జూన్ 23 నా SEZ ల చట్టం ఆమోదించబడింది.

→ 2006 ఫిబ్రవరి 10 నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది.

→ ఆంధ్రప్రదేశ్ లో గల అతి పెద్ద సెజ్ –**కాకినాడ సెజ్**

→ సెజ్ ల అభూవృద్ధికి APIIC నోడల్ ఏజన్సీగా పనిచేస్తుంది.

→ ఆంధ్రప్రదేశ్ లో గల సెజ్ ల సంఖ్య : 19 (31.12.2018).

→ ఆంధ్రప్రదేశ్ లో సెజ్ లు అధికంగా గల జిల్లా – విశాఖపట్నం (7) ( తరువాత –నెల్లూరు (5)).

→ ఆంధ్రప్రదేశ్ లో సెజ్ లు లేని జిల్లాలు – విజయనగరం, పాస్చీమాగోదావరి, గుంటూరు, కడప,కర్నూలు

- SEZ ల ద్వారా ఎగుమతులు – 12160.44 Cr.
- ఆంధ్రప్రదేశ్ లో సెజ్ ల ద్వారా ఉపాధి కల్పన : 77,291 మందికి
- APSEZ లో పెట్టుబడులు – 20516.04 Cr.

**8. ఆంధ్రప్రదేశ్ గ్యాస్ మౌళిక సదుపాయాల నిర్మాణ సంస్థ ( APGIC) : ( 2009 సెప్టెంబర్ 2 )**

→ APGIC – Andhra Pradesh Gas Infrastructure Corporation.

→ కంపెనీల చట్టం – 1956 ప్రకారం,APIIC మరియు APGENCO (51:49) నిష్పత్తి) ల జాయింట్ కంపెనీగా ఏర్పాటు చేయబడింది.

→ APGIC కి 2 ప్రధాన లక్ష్యాలు

1. గ్యాస్ ను అన్వేషించి, ఉత్పత్తి కార్యక్రమాలను నిర్వహించడం
2. ఆంధ్రప్రదేశ్ ను గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా రూపొందించడం

**9. ఆంధ్రప్రదేశ్ గ్యాస్ పంపిణీ సంస్థ (APGDC )**

→ APGDC – Andhra Pradesh Gas Distribution Corporation.

→ APGIC మరియు GAIL ల జాయింట్ సంస్థ గా ఇది ఏర్పాటు చేయబడింది.

→ APGDC యొక్క వార్షిక గ్యాస్ పంపిణీ సామర్థ్యం : 3.50 MMTPA.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ( APSWC) : ( 1958 ఆగస్టు )**

→ APSWC – Andhra Pradesh State Warehusing Corporation.

→ గిడ్డంగుల సంస్థ చట్టం – 1958 ద్వారా 1958 ఆగస్టులో ఏర్పాటు చేయబడింది.

→ APSWC యొక్క మూలధనం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 50 : 50

→ ఆహార ధాన్యాల భద్రత కోసం ఏర్పాటు చేయబడింది.

Table 6.1: Status of Operational Special Economic Zones (excluding de-notified SEZs) as on 31.12.2018:

| Description | No. of SEZs | Investment made (including FDIs) (Rs. in Cr.) | Employment generated (No.) | Exports from SEZs including deemed exports (Rs. in Cr.) |
|---|---|---|---|---|
| APIIC | 5 | 4632.74 | 10234 | 3666.87 |
| APIIC JVs | 3 | 4475.18 | 5834 | 854.93 |
| APIIC Assisted | 5 | 4894.41 | 42746 | 2065.04 |
| Private Developers | 5 | 4806.28 | 14556 | 5424.24 |
| VSEZ | 1 | 1707.43 | 3921 | 149.36 |
| **Total** | **19** | **20516.04** | **77,291** | **12160.44** |

### A. 6. 4 Status of operational Special Economic Zones in Andhra Pradesh

| Sl No. | District | No. of SEZs | Employment generated Nos | Total production including Mfg. deemed exports & DTA sales. (Rs. in Cr) | Investment made including FDI (By Developer & units) (Rs. in Cr) | Exports made (including deemed Exports) (Rs. in Cr) | Imports including Capital goods & Raw material (Rs. in Cr) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 1 | 2237 | 646.52 | 1549.80 | 516.68 | 138.46 |
| 2 | Vizianagaram | - | - | - | - | - | - |
| 3 | Visakhapatnam including VSEZ, GoI, SEZ | 7 | 42767 | 11875.48 | 12620.31 | 7274.40 | 9037.80 |
| 4 | East Godavari | 3 | 1990 | 2225.40 | 1735.53 | 2196.89 | 1983.36 |
| 5 | West Godavari | - | - | - | - | - | - |
| 6 | Krishna | 1 | 649 | 15.45 | 87.38 | 15.50 | 0.33 |
| 7 | Guntur | - | - | - | - | - | - |
| 8 | Prakasam | 1 | 1644 | 587.51 | 418.95 | 532.46 | 140.83 |
| 9 | SPS Nellore | 5 | 14656 | 1155.11 | 2177.91 | 964.46 | 792.63 |
| 10 | YSR | - | - | - | - | - | - |
| 11 | Kurnool | - | - | - | - | - | - |
| 12 | Ananthapuramu | - | - | - | - | - | - |
| 13 | Chittoor | 1 | 13348 | 27608.08 | 1926.07 | 660.10 | 317.03 |
| **Total** | | **19** | **77291** | **44113.55** | **20516.04** | **12160.44** | **12410.44** |

Source: VSEZ, Govt. of India.